


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శనివారం 13, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 167 | పేజీలు : 8 , వెల.2.00

స్పైనల్ మస్కులర్ అట్రోఫీ టైప్-2తో బాధపడుతున్న బేబీ ఆర్యాంశ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చిన్నారికి ఉత్తమ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్యాంశ్ చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి సహాయం అందిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన ఏడాది వయసున్న ఆర్యాంశ్ ప్రాణాలను కాపాడేందుకు ఇంజెక్షన్‌కు రూ. 1.5 కోట్లు అవసరం. జూన్ 20లోపు ఇంజెక్షన్ స్లాట్‌ను బుక్ చేసుకోవాలని, జులై నెలాఖరులోగా చికిత్స పూర్తిచేయాలని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది.



### 'ఉత్తమ వైద్యం అందిస్తాం'.. చిన్నారి

## ఆర్యాంశ్‌కు సీఎం రేవంత్ అండ

వార్త 2లో



2 లో..

## మీనాక్షికి దక్కని ఊరట.

### జోక్యం చేసుకోలేమన్న సుప్రీం ధర్మాసనం

రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తెలంగాణలో నమోదైన ఓ క్రిమినల్ కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే కారణంతో ఆమె నామి నేషన్‌ను రద్దుచేసిన ఈసీ నిర్ణయంలో జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయ స్థానం నిరాకరించింది. ఈ మేరకు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సదరు పిటిషన్‌ను కొట్టివేసింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్.. ఒకసారి నామినేషన్‌ను తిరస్కరించాక, ఏమైనా అభ్యంతరాలుంటే మళ్లీ ఎన్నికల సంఘాన్నే ఆశ్రయించాల్సిందేనని పేర్కొంది. ప్రస్తుత దశలో తాము నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేదని స్పష్టం చేసింది.





## పొలిటికల్ ఎంట్రీపై లారెన్స్ క్లారిటీ.. ప్రజలు ఓకే అంటేనే..

ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ తన పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. ప్రజలు ఆమోదిస్తేనే తాను రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. ప్రజలు కాదంటే రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో రాఘవ లారెన్స్ ఓ వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోలో తన రాజకీయ భవిష్యత్తు గురించి వివరించి చెప్పారు.

2

### రాజ్యసభకు ఖర్గే సహా 24

## మంది ఎంపీలు ఏకగ్రీవంగా ఎన్నిక



2

రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు.



2

## సింగరేణి కార్మికులకు గుడ్‌న్యూస్.. త్వరలో యథావిధిగా మెడికల్ బోర్డు

### లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల

## ఏర్పాటుకు ప్రణాళికలు: మంత్రి శ్రీధర్ బాబు



2

గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. లాజిస్టిక్స్ పాలసీ 2.0 పేరిట మౌలిక వసతుల అభివృద్ధికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్-2026 పేరిట లాజిస్టిక్స్ రంగంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది.



## టీఎంసీలో తిరుగుబాటు.. ఆజాద్-దూబె మధ్య మాటల యుద్ధం

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయం మరింత వేడెక్కుతోంది. తృణమూల్ కాంగ్రెస్‌లో నెలకొన్న తిరుగుబాటు రాజకీయ దుమారానికి దారితీసింది. టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్, బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబె మధ్య.. ఎక్స్ సోషల్ వేదికగా మాటల యుద్ధం సాగింది. టీఎంసీని చీల్చేందుకే ఆపరేషన్ లోటస్ పేరిట ప్రయత్నాలు సాగుతున్నాయని కీర్తి ఆజాద్ ఆరోపించారు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ప్రకాశ్ బారిక్.. నిశికాంత్ దూబె ఇంటి ముందే మీడియాతో మాట్లాడారన్నారు ఆజాద్. పలువురు టీఎంసీ నేతలు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలవడమూ ఇందులో భాగమని పేర్కొన్నారు.

2

### నియంత పాలనకు రోజులు

## దగ్గర పడ్డాయి

2

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్‌లోని హుజురాబాద్‌లో హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు.



### చట్టం అనే ముసుగులో కేంద్రం తీసుకొచ్చిన

## దొంగ దారి ఎస్ఐఆర్: మంత్రి పొంగులేటి



2

భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్ల ను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాం తాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.



### రికార్డు స్థాయిలో మోదీ పాలన..

2

## దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చడమే లక్ష్యం: ఎంపీ డీకే అరుణ



2

## మీరు విక్రయించే ఆయుధాలతోనే భారత్‌పై దాడులు.. ఐరోపా దేశాలకు జైశంకర్ స్ట్రాంగ్ కౌంటర్

# 'ఉత్తమ వైద్యం అందిస్తాం'.. చిన్నారి ఆర్యాంశ్‌కు సీఎం రేవంత్ అండ

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

స్పైనల్ మస్కులర్ అట్రోఫీ టైప్-2తో బాధపడుతున్న బేబీ ఆర్యాంశ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చిన్నారికి ఉత్తమ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్యాంశ్ చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి సహాయం అందిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన ఏడాది వయసున్న ఆర్యాంశ్ ప్రాణాలను కాపాడేందుకు ఇంజెక్షన్‌కు రూ.1.5 కోట్లు అవసరం. జూన్ 20లోపు ఇంజెక్షన్ స్లాట్‌ను బుక్ చేసుకోవాలని, జులై నెలాఖరులోగా చికిత్స పూర్తిచేయాలని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. దీంతో ప్రజల సహకారంతో ఇప్పటివరకు రూ.75 లక్షలను తల్లిదండ్రులు సేకరించారు. మరో రూ.75 లక్షలు కావాల్సి ఉండగా.. ఆ నిధుల సమీకరణకు ప్రభుత్వ సాయంపై ఆశలు పెట్టుకున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి, కావాల్సిన నిధులపై యూట్యూబర్ ఆదిరెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆదిరెడ్డి పోస్ట్‌కు సీఎం వెంటనే స్పందించారు. 'చిన్నారికి ఉత్తమ చికిత్స అందేలా చేస్తాం. సీఎంఆర్ఎఫ్ అధికారులు.. ఆ చిన్నారి తల్లిదండ్రులను సంప్రదిస్తారు. ఆర్యాంశ్ పూర్తిగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని ఎక్స్‌లో రేవంత్ పోస్ట్ చేశారు. సీఎం ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ అధికారులు తక్షణమే చిన్నారి ఆర్యాంశ్ తల్లిదండ్రులను సంప్రదించనున్నారు.

# పొలిటికల్ ఎంట్రీపై లారెన్స్ క్లారిటీ.. ప్రజలు ఓకే అంటేనే..

చెన్నై, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ తన పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. ప్రజలు ఆమోదిస్తేనే తాను రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. ప్రజలు కాదంటే రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో రాఘవ లారెన్స్ ఓ వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోలో తన రాజకీయ భవిష్యత్తు గురించి వివరించి చెప్పారు. తుది నిర్ణయాన్ని ప్రజలకే వదిలేశారు. పొలిటికల్ ఎంట్రీపై త్వరలో ప్రకటన చేస్తానని చెప్పారు. లారెన్స్ తన పోస్టులో.. 'ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా.. మీ బాధ్యతను నిజాయతీగా నిర్వర్తించండి. ఈ వీడియో చూసిన తర్వాత, దయచేసి మీ సలహాలను, మార్గదర్శకత్వాన్ని కామెంట్స్ రూపంలో పంచుకోండి. మీరు 'వద్దు' అని చెబితే.. నేను రాజకీయాల్లోకి రాను. సమాజానికి నా నిస్వార్థ సేవను ఇలాగే కొనసాగిస్తాను. కానీ మీరు 'అవును' అని చెబితే.. మీ అందరి ఆశీస్సులతో ఈ రాజకీయ ప్రయాణాన్ని ఎప్పుడు, ఎవరితో కలిసి ప్రారంభించాలో నిర్ణయించుకుంటాను' అని పేర్కొన్నారు.

# టీఎంసీలో తిరుగుబాటు.. ఆజాద్-దూబె మధ్య మాటల యుద్ధం

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయం మరింత వేడెక్కుతోంది. తృణమూల్ కాంగ్రెస్‌లో నెలకొన్న తిరుగుబాటు రాజకీయ దుమారానికి దారితీసింది. టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్, బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబె మధ్య.. ఎక్స్ సోషల్ వేదికగా మాటల యుద్ధం సాగింది. టీఎంసీని చీల్చేందుకే ఆపరేషన్ లోటస్ పేరిట ప్రయత్నాలు సాగుతున్నాయని కీర్తి ఆజాద్ ఆరోపించారు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ప్రకాశ్ బారిక్.. నిశికాంత్ దూబె ఇంటి ముందే మీడియాతో మాట్లాడారన్నారు ఆజాద్. పలువురు టీఎంసీ నేతలు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలవడమూ ఇందులో భాగమని పేర్కొన్నారు. కానీ పార్టీని బలహీనపరిచే ఈ కుట్రలన్నీ విఫలమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. తననూ తిరుగుబాటులో చేరాలని పలువురు బీజేపీ ఎంపీలు, ఆ పార్టీ నేతలు సంప్రదించారని ఆరోపించిన ఆయన.. భద్రతా సిబ్బందిని తగ్గించి ఒత్తిడి తెస్తున్నప్పటికీ తాను లొంగనని స్పష్టం చేశారు. ఆజాద్ వ్యాఖ్యలపై నిశికాంత్ దూబె స్పందిస్తూ.. తన నివాసం ముందు ఎవరైనా మీడియా సమావేశం నిర్వహించుకోవచ్చన్నారు. ఆజాద్‌తో దశాబ్దకాలం పాటు బీజేపీలో కలిసి పనిచేశానని, ఆయన తండ్రి తనకు సంరక్షకుడిలాంటి వారని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆయన స్వగ్రామం తన లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోనే ఉందని కూడా పేర్కొన్నారు. దూబె మాటలపై మరోసారి స్పందించిన కీర్తి ఆజాద్.. తమ మధ్య వ్యక్తిగత విభేదాలేవీ లేవని స్పష్టం చేశారు. రాజకీయ శత్రుత్వం ఎంతున్నా దాన్ని వ్యక్తిగత అంశాలకు ఆపాదించకూడదని ఆయన హితవు పలికారు. ఆపరేషన్ లోటస్ విషయాన్నే తాను ప్రస్తావించానని, దీనికి ప్రత్యేక ఆధారాలేం అక్కర్లేదన్న ఆయన.. పార్లమెంట్‌లో దూబెను కలుస్తానని చెప్పారు.

# రాజ్యసభకు ఖర్గే సహా 24 మంది ఎంపీలు ఏకగ్రీవంగా ఎన్నిక

న్యూఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే నాలుగు సీట్లు గెలుచుకోగా, గుజరాత్‌లోని నాలుగు సీట్లను కూడా ఎన్డీయే ఎగరేసుకుపోయింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ 3 సీట్లు గెలుచుకోగా, బీజేపీ ఒక సీటు దక్కించుకుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 3 సీట్లు, రాజస్థాన్‌లోని 3 సీట్లలో రెండు సీట్లు బీజేపీ గెలుచుకుంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లోని ఒక్కో స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. మేఘాలయలో ఎన్డీయే భాగస్వామి అయిన ఎన్‌పీపీ అక్కడి ఏకైక స్థానాన్ని గెలుచుకుంది. మహారాష్ట్ర, ఒడిశాలోనూ ఒక్కోసీటును ఎన్డీయే దక్కించుకోగా, తమిళనాడులోని ఏకైక స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.




# మీనాక్షికి దక్కని ఊరట..

## జోక్యం చేసుకోలేమన్న సుప్రీం ధర్మాసనం

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి






రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తెలంగాణలో నమోదైన ఓ క్రిమినల్ కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే కారణంతో ఆమె నామినేషన్‌ను రద్దుచేసిన ఈసీ నిర్ణయంలో జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ మేరకు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సదరు పిటిషన్‌ను కొట్టివేసింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్.. ఒకసారి నామినేషన్‌ను తిరస్కరించాక, ఏమైనా అభ్యంతరాలుంటే మళ్లీ ఎన్నికల సంఘాన్నే ఆశ్రయించాల్సిందేనని పేర్కొంది. ప్రస్తుత దశలో తాము నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేదని స్పష్టం చేసింది. పిటిషనర్ మీనాక్షి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్వీ వాదనలు వినిపిస్తూ.. కనీసం రెండేళ్ల శిక్ష విధించే అవకాశమున్న కేసులనే అభ్యర్థులు తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత కేసులో సమన్లు మాత్రమే జారీ అయ్యాయని ధర్మాసనానికి వివరించారు. అయినప్పటికీ రిటర్నింగ్ అధికారి తప్పుగా ధ్రువీకరిస్తూ.. నామినేషన్‌ను తిరస్కరించారని వాదించారు. దీనిపై స్పందిస్తూ, నామినేషన్ తిరస్కరణ విషయంలో తాము జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం.. గతంలో అలాంటి తీర్పులేమైనా ఉంటే న్యాయస్థానం దృష్టికి తీసుకురావాలని సూచించింది. అయితే.. అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం మీనాక్షి సమర్పించిన ఫారం-26 అఫిడవిట్‌లో తెలంగాణ కేసు వివరాలు పొందుపరచలేదని రిటర్నింగ్ అధికారి అర్వింద్ శర్మ పేర్కొన్నారు. ఈ అంశంపై బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. మీనాక్షి నామినేషన్ తిరస్కరణకు గురైన అంశాన్ని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితూ పట్వారీ తీవ్రంగా ఖండించారు.

# లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. లాజిస్టిక్స్ పాలసీ 2.0 పేరిట మౌలిక వసతుల అభివృద్ధికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్-2026 పేరిట లాజిస్టిక్స్ రంగంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సదస్సు వేదికగా లాజిస్టిక్స్ రంగ భవిష్యత్ అవకాశాలపై చర్చ జరిగింది. బాండెడ్ వేర్ హౌసింగ్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో లాజిస్టిక్స్ కీలక రంగమని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సముద్ర తీరం లేకపోవడాన్ని డిజైన్ అడ్వాంటేజ్‌గా తెలంగాణ మార్చుకుంటుందన్నారు. ఏఐ సైబర్ సెక్యూరిటీ మెషీన్ లెర్నింగ్ వినియోగానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు ఉన్న మానవ వనరుల తయారీపై దృష్టి సారించినట్లు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలంటూ ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు పిలుపుఇచ్చారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తమ ప్రభుత్వం హామీ ఇస్తుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి: హరీశ్ రావు

కరీంనగర్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్‌లోని హుజురాబాద్‌లో హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని ఆరోపించారు. కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు.

# సింగరేణి కార్మికులకు గుడ్‌న్యూస్.. త్వరలో యథావిధిగా మెడికల్ బోర్డు

హైదరాబాద్,

సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేపు(శనివారం) మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ.1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునీకీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# చట్టం అనే ముసుగులో కేంద్రం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్: మంత్రి పొంగులేటి

ఖమ్మం, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ధి పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెల్పిపారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు. తెలంగాణాలో ఎఫ్ఐఆర్ ఉందని అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మనమందరం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడి ఓటు పోగొట్టకుండా జాగ్రత్త పడాలని బీఎల్ఏలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

# రికార్డు స్థాయిలో మోదీ పాలన.. దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చడమే లక్ష్యం: ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా నిలపాలనే సుదూర లక్ష్యంతో ప్రధాని మోదీ ముందుకు సాగుతున్నారని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం చారిత్రాత్మక మైలురాళ్లను అధిగమిస్తూ, రికార్డు స్థాయి పాలనతో ముందుకు సాగుతోందని డీకే అరుణ కొనియాడారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే రెండు కళ్లుగా భావించి ప్రధాని మోదీ నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లే నేడు భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఆమె స్పష్టం చేశారు. కేవలం ఆర్థిక రంగాన్నే కాకుండా, దేశ రక్షణకు పెద్దపీట వేస్తూ ఉగ్రవాదుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని డీకే అరుణ పేర్కొన్నారు. ప్రధాని మోదీ హయాంలో అమలువుతున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలు, చారిత్రాత్మక నిర్ణయాలను ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. స్వచ్ఛ భారత్, జన్ ధన్ యోజన, జీఎస్టీ అమలు, త్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశ ముఖచిత్రమే మారిపోయిందన్నారు. మహిళా సాధికారతకు కేంద్రం కట్టుబడి ఉందన్న ఆమె.. 2030 నాటికి దేశంలో 3 కోట్ల మంది మహిళలను 'లఖ్‌పతి, కరోడ్‌పతి దీదీలు'గా మార్చడమే లక్ష్యంగా ప్రధాని విజన్‌తో పనిచేస్తున్నారని తెలిపారు. పీఎం కిసాన్, సుకన్య సమృద్ధి వంటి పథకాలు ప్రజల్లో ఎంతో భరోసానిచ్చాయని, ముఖ్యంగా రైతులకు ఎరువుల రూపంలో ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.24 వేల వరకు భారీ రాయితీ అందుతోందని ఆమె వివరించారు.

# మీరు విక్రయించే ఆయుధాలతోనే భారత్‌పై దాడులు.. ఐరోపా దేశలకు జైశంకర్ స్ట్రాంగ్ కౌంటర్

ఫిన్లాండ్: ఇంధన కొనుగోళ్ల కోసం రష్యాను భారత్ ఎంచుకోవడాన్ని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ (రా జీుఱంష్ట్రుఅఝుతీ) సమర్థించారు. రష్యా విషయంలో భారత్ అనుసరిస్తున్న వైఖరిపై ఐరోపా దేశాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. తమను ప్రశ్నిస్తున్న దేశాలే భారత ప్రత్యర్థులకు ఆయుధాలు అమ్ముతున్నాయని, ఆ ఆయుధాలతోనే భారత్‌పై దాడులు జరుగుతున్నాయని అన్నారు. తమను ప్రశ్నిస్తున్న దేశాలు ద్వంద్వ వైఖరి విడనాలని అన్నారు. ఫిన్లాండ్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఇంధనం కొనుగోలకు రష్యా విషయంలో భారత్ అనుసరిస్తున్న విధానంపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఆ దేశ చమురుపై భారత్ ఆధారపడుతోందన్న ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమిచ్చారు. జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రత, ఆర్థిక అంశాల ఆధారంగా భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఉంటాయని అన్నారు.

## పరాకాష్టకు బిజెపి నీచ రాజకీయాలు



హైదరాబాద్

దేశంలో బీజేపీ నీచ రాజకీయం పరాకాష్టకు చేరిందని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. గడిచిన 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం.. విలువలను వదిలేసి, తీవ్ర దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణెళి దీనికి తాజా ఉదాహరణ అని అన్నారు. ఈ అప్రజాస్వామిక చర్యలను దేశ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని... బీజేపీ చేస్తున్న ఈ అన్యాయపు రాజకీయాలకు కాలమే సమాధానం చెబుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను అత్యంత అన్యాయంగా, నిబంధనలకు విరుద్ధంగా తిరస్కరించారని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో ఉన్న అసెంబ్లీ సంఖ్యాబలం ప్రకారం.. బీజేపీకి దక్కేది కేవలం రెండు రాజ్యసభ సీట్లు మాత్రమేనని.. కానీ.. ఎలాగైనా సరే కాంగ్రెస్‌కు దక్కాల్సిన రాజ్యసభ సీటును లాక్కోవాలనే కుట్రతోనే.. కావాలని మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలవలేక, ఇలాంటి దొడ్డిదారి రాజకీయాలతో ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు జగ్గారెడ్డి. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ ను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది కాంగ్రెస్. నామినేషన్ను తిరస్కరించిన రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని కోరింది. మీనాక్షిపై తెలంగాణలో అసలు క్రిమినల్ కేసే లేదని, కేవలం కోర్టు నోటీసు మాత్రమే ఉందని పిటిషన్లో పేర్కొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పిటిషన్ పై విచారణకు అంగీకరించింది సుప్రీంకోర్టు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

### డిఇవోలకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు

హైదరాబాద్,

డీఈఓలకు తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్.. డీఈఓలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలలు పున:ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు, విద్యా నాణ్యత మెరుగుదలకు అన్ని పాఠశాలల్లో అకాడమిక్ ప్యానెల్ తనిఖీలు నిర్వహించాలని మార్గనిర్దేశర చేశారు. ఏ పాఠశాలలోనూ ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు, సర్దుబాటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాల మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా నిర్వహించాలని నవీన్ నికోలాస్ దిశానిర్దేశర చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం బలోపేతం చేయడంతో పాటు ప్రీ-ప్రైమరీ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశిరచారు. యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర విద్యార్థుల హక్కుల పంపిణీని సకాలంలో పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, తయారీ, వడ్డింపు పక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని నవీన్ నికోలాస్ ఆదేశించారు. విద్యార్థుల నమోదు పెంపు కార్యక్రమాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల సంవత్సరంగా మార్చేందుకు సమష్టి కృషి, నిబద్ధతతో పనిచేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్ సూచించారు.

## పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం

### కొత్తగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ


### విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్

### వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047'

### నీతి ఆయోగ్ భేటీలో సిఎం చంద్రబాబు వెల్లడి

న్యూఢిల్లీ,

పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని అలాగే ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూలన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు. ఆర్టీజీఏస్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర్' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంకేతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం మంది.. వెనుకబడిన 20శాతం మందిని ఆదుకునేలా వినూత్న కార్యక్రమం తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ హెల్త్ రికార్డుల కోసం 'ప్రాజెక్ట్ సంజీవని' అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసేలా ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తున్నట్లు వివరించారు. ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.5శాతం కంటే తగ్గడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత, వృద్ధాప్య సమస్యలను అధిగమించేందుకు ఏపీలో కొత్త 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకువస్తామని వివరించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



# ఎపి మద్యం కేసులో ఇడి దూకుడు

### రాజ్‌కసిరెడ్డి, కారుమూరిల అరెస్ట్

### పలుచోట్ల ఇడి ముమ్మర సోదాలు

హైదరాబాద్,

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. ఏపీ మద్యం స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో నిందితుడు మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసంలో కారుమూరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌లో విచారణను వేగంతం చేసిన ఈడీ.. గురువారం ఉదయం హైదరాబాద్ నగరవ్యాప్తంగా పదిచోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఇందులో భాగంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలించారు. అనంతరం మరో నిందితుడిగా ఉన్న కారుమూరిని అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి ఇళ్లతోపాటు మరో ఆరుగురి నిందితుల ఇళ్లలో గురువారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇల్లు, కార్యాలయాల్లోనూ దాడులు కొనసాగుతున్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. హవాలా, మనీలాండరింగ్ ద్వారా నిధులు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ క్రమంలో నానక్‌రామ్‌గూడలోని నివాసంలో రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది. ఏపీలోని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇల్లు, కార్యాలయంలోనూ సోదాలు కొనసాగాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు



చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు. వైకాపా ప్రభుత్వ పెద్దల తరఫున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఈడీ చేర్చింది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద మద్యం కుంభకోణం కావటంతో పాటు సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.3,200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్ధిదారుకు చేర్చినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఈడీ.. దర్యాప్తులో మూలాలను వెలికితీస్తోంది.


## పారదర్శకంగానే డిఎస్సీ నియామకాలు

### 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' పై కనీస అవగాహన లేని జగన్

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

అమరావతి,

పారదర్శకంగా జరిగిన డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో కూడా వైఎస్ జగన్ గొడ్డలి రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ నేతలకు 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' అంటే ఏమిటో కూడా కనీస అవగాహన లేదని టీడీపీ ఎమ్మెల్సీ ఎద్దేవా చేశారు. వైసీపీ తమ రాజకీయ విద్రోహ కార్యకలాపాల కోసం నిరుద్యోగ యువతను వాడుకుంటోందని విమర్శించారు. గురువారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. 'నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందంగా జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఆరోపణను ఆధారాలతో సహా నిరూపిస్తుంటే.. జగన్ కళ్లున్నా చూడలేని కబోదిలా మాట్లాడుతున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. వైసీపీ ముఠా కంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులే నయమని.. వారి కంటే దారుణంగా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది సెప్టెంబర్ 15వ తేదీన అభ్యంతరాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన తర్వాతే డీఎస్సీ ' ÷నైల్ సెలక్షన్ లిస్ట్' విడుదల చేశామని గుర్తు చేశారు. ఎస్సీఈఆర్టీ నిపుణుల ప్రత్యేక భద్రత నడుమ మొత్తం పక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని వివరించారు. సమాచార వ్యవస్థ లేని రోజుల్లో ఆఫీసుల వద్ద రిజల్ట్స్ నోట్స్ పెట్టే వారని.. కానీ నేడు అంతా ఆన్‌లైన్‌లో స్పష్టంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో దొంగ సర్టిఫికెట్లతో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ పోటీల్లో కేవలం పాల్గొన్న వారికి దొంగ సర్టిఫికెట్లతో సచివాలయ ఉద్యోగాలు కట్టబెట్టారని విమర్శించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడ గురించి తెలియకుండా వైఎస్ జగన్ సచివాలయ ఉద్యోగాలు ఇచ్చారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగాల్లో క్రీడాకారులకు న్యాయం చేశానని జగన్ సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆమోదించిన 65 ఆటల జాబితానే పోర్టల్‌లో ఉంచామని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. అందులో కూటమి ప్రభుత్వం సొంతంగా చేర్చిన ఆట ఒక్కటి కూడా లేదన్నారు. యాదయ్య అనే క్రీడాకారుడు సరైన సర్టిఫికెట్స్ సమర్పించ లేదు.. ఆ విషయమే



అతడు గ్రీవెన్స్‌లో కూడా ఒప్పుకున్నారని వివరించారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న బొంత రోశయ్య అనే వ్యక్తిపై ఫోన్ నెంబర్‌తో సహా ఎఫ్ఐఆర్ నమోదైందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలిపారు. వ్యవస్థలను మేనేజ్ చేసే వైఎస్ జగన్‌కు..7 ఏళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో నోటీసులు ఇచ్చి వివరణ తీసుకుంటారనే కనీస చట్ట పరిజ్ఞానం కూడా లేదా? అంటూ వైసీపీ అధినేతను ఆయన ప్రశ్నించారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన జగన్మోహన్ రెడ్డి.. నేడు అవినీతికి వ్యతిరేకంగా పోరాడతాననడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ÷ూజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డీఎస్సీ స్కామ్‌పై చర్చించే దమ్ము వైఎస్ జగన్‌కు ఉందా? అని సవాల్ విసిరారు. కూనా రవికుమార్, భరత్‌లపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని మొన్ననే వైసీపీకి ఛాలెంజ్ చేశామని గుర్తు చేశారు. దమ్ముంటే ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు.

## ఇడి సోదాలతో జగన్‌లో వణుకు

### అందుకే డైవర్షన్ పాలిటిక్స్

### చింతకాయల విజయ్ విమర్శలు

అమరావతి,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టిడిపి రాజ్యసభ అభ్యర్థి చింతకాయల విజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీ అధికారుల సోదాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అసత్య ఆరోపణలతో జగన్ మీడియా ముందుకు వచ్చారని ధ్వజమెత్తారు. జగన్ పీఏ సహా అనుచరగణమంతా ఈడీ సోదాల్లో అడ్డంగా దొరుకుతుండటంతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారని ఎద్దేవా చేశారు. గురువారం అమరావతిలో విజయ్ మీడియాతో మాట్లాడారు. ఈడీ సోదాలతో అసలు సూత్రధారి జగన్‌కు వెన్నులో వణుకు మొదలైందని విజయ్ విమర్శించారు. ఈడీ తన దాకా వస్తుందని.. ఆయనకు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. కాక్రోచ్‌లు వచ్చేది జగన్ కోసమేనని సెటైర్లు గుప్పించారు. జెన్ జీ, జెన్ ఆల్ఫాతో ఉండటంతోనే.. గత ఎన్నికల్లో 11సీట్లకు గొడ్డలి పార్టీని ప్రజలు పరిమితం చేశారని విమర్శించారు. వెన్నుపోటు, గొడ్డలి పార్టీ, కోడి కత్తి, డైవర్షన్ రాజకీయాలకు ప్యాంటు, షర్టు వేస్తే అది జగన్‌లాగా ఉంటుందని సెటైర్లు గుప్పించారు. చంద్రబాబు, లోకేశ్‌లు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తామని చెప్పుకొచ్చారు. టీడీపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరుగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రయోగాలు కొత్త కాదని.. పార్టీ ఐడియాలజీని ముందుకు తీసుకెళ్తామని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో మిస్సింగ్ కలకలం

### తల్లీ ముగ్గురు బిడ్డల అదశ్యం

### గాలింపు చేపట్టిన పోలీస్ బృందాలు

కామారెడ్డి,

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమవడం తీవ్ర కలకలం రేపుతోంది. గాంధీనగర్‌లో తల్లితో పాటు ముగ్గురు పిల్లలు కనిపించకుండా పోయారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. తల్లి లయ(31), కొడుకు శివ(13), ఇద్దరు కుమార్తెలు బిందు(16), దివిజ(08) ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం బయటకు వెళ్లిన నలుగురు ఇంటికి తిరిగి రాలేదు. వారి కోసం వెతికినా ఆచూకీ లేకపోవడంతో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో బంధువులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్ కాల్స్ వివరాలు పరిశీలిస్తున్నారు. నలుగురు ఒకేసారి అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వీరి మిస్సింగ్‌కు కుటుంబకలహాలే కారణమని తెలుస్తోంది. గాంధీనగర్‌కు చెందిన లయ అనే మహిళకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. పె÷-లళైనప్పటి నుంచి భార్యాభర్తల మధ్య వివాదాలు ఉన్నప్పటికీ ఈ మధ్య కాలంలో మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇరు కుటుంబాల సభ్యులు పంచాయితీ నిర్వహించి.. ఇరువురూ కలిసుండేలా ఒప్పించారు. ఇందులో భాగంగా భార్యాభర్తలు, పిల్లలతో కలిసి గాంధీనగర్‌లో ఉంటున్నారు. మళ్లీ గొడవలు మొదటికి రావడంతో మనస్థాపం చెందిన లయ తన ముగ్గురు పిల్లలను తీసుకుని ఇంట్లో నుంచి బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పిల్లలను తీసుకుని బయటకు వెళ్లిన లయ తిరిగి రాకపోవడంతో.. భర్త, బంధువులు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఎపి నలుగురు రాజ్యసభ అభ్యర్థుల ఏకగ్రీవం


:ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేసిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఎన్నికల సంఘం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. రాజ్యసభ సభ్యులుగా భాష్యం రామకృష్ణ, సానా సతీష్, చింతకాయల విజయ్, లింగమనేని రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో ఎన్నిక అవసరం లేకుండానే వీరి ఎన్నిక ఖరారైంది.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఇది జాగరూక తెలంగాణ!

ఇంగువ కట్టిన గుడ్డ ఎంత ఉతికినా వాసన పోనట్లు అనే సామెత లాగనే తెలంగాణ పరిస్థితి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించి పుష్కర కాలం దాటింది. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పదేళ్ల గడువు ముగిసి కూడా రెండేళ్లు అయింది. అయినా తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, యాస, భాష, సంస్కృతిపై ఆధిపత్య అహంకారపూరిత ధోరణి చూపడం ఏమాత్రం తగ్గడం లేదు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రజల త్యాగాలు, ఉద్యమాలతో స్వరాష్ట్రం సిద్ధించింది. అయినా.. ఈ ప్రాంత అస్తిత్వాన్ని తక్కువ చేసి చూసే అధికార పెత్తనపు ప్రభావం సందర్భానుసారంగా చూస్తూనే ఉన్నాం. దేశచరిత్రలో తెలంగాణ ప్రాంతానికి విశిష్టమైన స్థానం ఉంది. దక్షిణ, ఉత్తర భారత ప్రాంతాలను అనుసంధానించే భౌగోళిక ప్రాంతమిది. ఇరుప్రాంతాల రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిణామాలకు కేంద్రబిందువుగా తెలంగాణ నిలుస్తుంది. విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల సమ్మేళనంగా ఎదిగిన తెలంగాణ దేశ చరిత్రలోనే తనకంటూ ఒక ప్రత్యేక చరిత్రను సృష్టించుకుంది. నాటి కాకతీయులు, కుతుబ్ షాహీలు, అసఫ్ జాహీల నుంచి హైదరాబాద్ రాష్ట్రం దాకా.. అటు నుంచి ఉమ్మడి రాష్ట్రంలో 12 ఏళ్ల కిందటి పాలన దాకా, ఇది పోరాటాల గడ్డగానే ఎదిరించి నిలిచింది. సమ్మక్క-సారలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, రాంజీ గోండు, కొమరం భీం, దొడ్డి కొమురయ్య, శ్రీకాంతాచారి వంటి ధీరులెందరో పుట్టిన గడ్డపై ఆత్మగౌరవ అస్తిత్వ నినాదాలకు త్యాగధనులై నిలిచారు. మొత్తంగా చూస్తే.. తల తెగిపడ్డా తలవంచని నైజం తెలంగాణది.! ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షించే ఆలోచనాత్మక ఆత్మగౌరవ చైతన్యంగా మార్పు చెందింది. తద్వారా సాంస్కృతికంగా తెలంగాణ అస్తిత్వం, భాష, యాస, సంప్రదాయాలు మరింత బలపడ్డాయని చెప్పొచ్చు. దేశంలోని అనేక ప్రాంతీయ ఉద్యమాలు భాష, కులం లేదా వలసదారుల వ్యతిరేకత వంటి అంశాల చుట్టే తిరిగాయి. ాశ్రీంశీ =ముఁ - విశ్వగురు నరేంద్ర మోడీ కానీ, తెలంగాణ సెంటిమెంట్ ప్రధానంగా ఆత్మగౌరవం, చారిత్రక హక్కులు, వనరుల సమాన పంపిణీ, ప్రాంతీయ అస్తిత్వంపైనే ఆధారపడి నడిచింది. దేశంలో ఎన్నో ప్రాంతీయ ఉద్యమాలు జరిగినప్పటికీ తెలంగాణ ఉద్యమం వాటన్నింటికంటే భిన్నమైనది. హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడం, అనంతరం ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు, త్యాగాల ఫలితంగా తిరిగి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించడం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన పరిణామ ఘట్టాలుగా పేర్కొనవచ్చు. దేశంలోని కొన్ని ప్రాంతీయ ఉద్యమాలు సాయుధ పోరాటాలు లేదా తీవ్రవాద మార్గాలను ఆశ్రయించిన సందర్భాలు ఉండగా.. తెలంగాణ ఉద్యమం మాత్రం ఆరు దశాబ్దాల పాటు ప్రజాస్వామ్యబద్ధమైన పంథాలోనే కొనసాగింది. ప్రజల నిరసనలు, సాంస్కృతిక ఉద్యమాలు, రాజకీయ చర్చలు, రాజ్యాంగబద్ధమైన ప్రక్రియల ద్వారా రాష్ట్ర సాధన లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా చరిత్రలో తెలంగాణ ఉద్యమం ప్రత్యేకంగా నిలిచిపోయింది. తెలంగాణ యాస, భాష, సంస్కృతి, ఆహార్యాన్ని అవమానించే, బాలల భవితకు బంగారు బాటలు వేద్దాం ాాఁజవతీఅంవఎవత్ విమర్శనాత్మక దృష్టితో చూస్తారు. వారు సామాన్యులైనా, ఉన్నతులైనా సరే.. ఈ విషయంలో తెలంగాణ సమాజం ఒకే విధమైన పరిణతిని చూపుతుంది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాజకీయంగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహావేశాలను రేకెత్తించాయి; ఇప్పటికీ ఆ వేడి చల్లారలేదు. ఇందుకు ఉదాహరణగా చూస్తే.. రాష్ట్ర విభజన తొలినాళ్లలోనే ప్రధాని మోడీ తల్లిని చంపి బిడ్డను బతికించారు అని పార్లమెంట్ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజం రాజకీయాలకు అతీతంగా ముక్తకంఠంతో తీవ్రంగా వ్యతిరేకించింది, ఆందోళనలకు పూనుకుంది. ఆయనతోనే అలాంటి వ్యాఖ్యలు ఆగలేదు. టిడిపి అధినేత చంద్రబాబు సందర్భానుసారంగా తెలంగాణపై చేసే అసంబద్ధ వ్యాఖ్యలపైనా తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. ఇటీవల బెంగళూరు బిజెపి ఎంపి తేజస్వి సూర్య పార్లమెంట్లో తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలు కూడా తీవ్ర దుమారం రేపాయి. సమాజం వీటిని ఏకకంఠంతో వ్యతిరేకించింది. తాజాగా మరో టిడిపి నేత, ఈ ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కూడా 'తెలంగాణ అనే పదం డిక్షనరీలోనే లేదు' అని చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఖండనలు ఎదుర్కొన్నారు. తెలంగాణ చారిత్రక ఆధారాలను సైతం మేధావులు, చరిత్రకారులు రుజువులతో చూపారు. ఇక ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, తెలంగాణ పుష్కర కాల ఆవిర్భావం రోజున 'నవ నిర్మాణ సభ' పేరిట రాజధానిలో ప్రెస్ మీట్ పెట్టి 'తెలంగాణ నీ అయ్య జాగీరా..?' అని విద్వేషాలు రెచ్చగొట్టేలా కామెంట్ చేశారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయిన ఆంధ్ర రాష్ట్రం, అనంతరం హైదరాబాద్ రాష్ట్రంతో విలీనమై ఆంధ్రప్రదేశ్‌గా అవతరించింది. ఆరు దశాబ్దాల తర్వాత మళ్లీ స్వరాష్ట్రంగా విభాజితమైంది. ఇలా చూస్తే తెలంగాణ కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదు. ఇది త్యాగాల చరిత్ర గల గడ్డ, పోరాటాల వారసత్వ బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన నేల. రాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్లు దాటినా, తెలంగాణ అస్తిత్వాన్ని ప్రశ్నించే శక్తులు వస్తే ఇక్కడి సమాజం నిశ్శబ్దంగా ఉండదు. తన యాసను, భాషను, సంస్కృతిని, చరిత్రను అవమానించే ప్రయత్నాలను సహించదు, తిప్పికొడుతుంది. తొలి, మలి దశల స్వరాష్ట్ర ఉద్యమ కాలాల్లో తెలంగాణ ప్రజానీకం ఎలా అప్రమత్తంగా ఉందో, రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా అదే చైతన్యంతో స్పందిస్తోంది. తెలంగాణ రాష్ట్రం అనేది దశాబ్దాల పాటు సాగిన ప్రజాస్వామ్య ఉద్యమం, ప్రజల ఆకాంక్షలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిందనే భావన తెలంగాణ సమాజంలో బలంగా ఉంది. అందువల్ల రాష్ట్ర అస్తిత్వం, చరిత్ర, స్వాభిమానానికి సంబంధించిన అంశాలపై వచ్చే వ్యాఖ్యలు సహజంగానే ప్రజల్లో భావోద్వేగ స్పందనకు దారితీస్తుంటాయి. తెలంగాణ ప్రజలు నిత్యం రాజకీయ ఎత్తుగడలను, ప్రాంతీయ వివక్షను నిశితంగా గమనిస్తూనే ఉంటారు. ఆత్మగౌరవంలో రాజీపడని తత్వం, చరిత్ర నుంచి నేర్చుకున్న చైతన్యం, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యమే తెలంగాణ బలం. అందుకే ఇది మౌనంగా ఉండే తెలంగాణ కాదు.. చివరగా ఒకమాట.. ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం. అదే ప్రాంతం వాడు దోపిడీ చేస్తే ప్రాణముండగానే పాతరేస్తాం!! తెలంగాణ ప్రజా కవి కాళోజీ నారాయణరావు వ్యాఖ్యల స్ఫూర్తిని తెలంగాణ సమాజం పాటిస్తుంది. అందుకే.. ఇది జాగురుక




# రష్యా చమురు కొనుగోళ్లపై విమర్శలు

## యూరప్ ద్వంద్వ వైఖరిని ఎండగట్టిన విదేశాంగ మంత్రి జైశంకర్



రష్యా నుండి భారతదేశం భారీగా చమురు కొనుగోలు చేస్తోందంటూ అమెరికా మరియు కొన్ని యూరప్ దేశాలు చేస్తున్న విమర్శలపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా స్పందించారు. యూరప్ పర్యటనలో భాగంగా ఫిన్‌లాండ్‌లో జరిగిన 'కుల్తరంటా టాక్స్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, భారతదేశ ఇంధన భద్రత మరియు జాతీయ ప్రయోజనాల కోసం తీసుకుంటున్న నిర్ణయాలను గట్టిగా సమర్థించారు. ఇదే సమయంలో అంతర్జాతీయ వేదికలపై పాశ్చాత్య దేశాలు ప్రదర్శిస్తున్న ద్వంద్వ వైఖరిని ఆయన ముక్కుసూటిగా ప్రశ్నించారు. వర్ధమాన శక్తులు మరియు నూతన భౌగోళిక రాజకీయ పోటీ' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు జైశంకర్ గట్టి సమాధానమిచ్చారు. భారతదేశం కేవలం ధరలు, మార్కెట్ లభ్యత ఆధారంగానే చమురును కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో రష్యా చమురు పెద్ద ఎత్తున అందుబాటులో ఉన్న సమయంలో భారత్ ఆ అవకాశాన్ని తన దేశ అవసరాల కోసం వినియోగించుకుందని తెలిపారు. 2022లో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించిన తరుణంలో, ప్రపంచ ఇంధన మార్కెట్ కుప్ప కూలకుండా స్థిరంగా ఉంచడంలో భారతదేశం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండటం కోసం రష్యా చమురును కొనుగోలు చేయాలని ఆనాడు అమెరికా కూడా భారత్‌ను ప్రోత్సహించిందని, కానీ ఇప్పుడు అదే దేశాలు విమర్శలకు దిగడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు. యూరప్ దేశాల చారిత్రక వైఖరిపై విమర్శలు గుప్పిస్తూ, ఏ యూరోపియన్ దేశంపైనా భారతీయ ఆయుధాలతో దాడి జరగలేదని, కానీ భారతదేశానికి వ్యతిరేకంగా ఉపయోగించే ఆయుధాలు యూరప్ నుండి ఇతర దేశాలకు వెళ్లిన సందర్భాలు స్పష్టంగా ఉన్నాయని జైశంకర్ గుర్తుచేశారు. అంతర్జాతీయ రాజకీయాల్లో సూత్రాలు, నైతికతల పేరుతో గొప్పలు మాట్లాడే దేశాలు తమ స్వంత ప్రయోజనాల కోసం విధానాలను మార్చుకుంటున్నాయని మండిపడ్డారు. తాము కూడా ప్రపంచ రాజకీయాలను పూర్తిగా అర్థం చేసుకున్నామని, ఏది తమ జాతీయ ప్రయోజనమో దానికే భారతదేశం ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని విదేశాంగ మంత్రి స్పష్టం చేశారు. జైశంకర్ చేసిన ఈ ఘాటు వ్యాఖ్యలు ప్రస్తుతం అంతర్జాతీయ దౌత్య వేదికలపై పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారాయి.

# నేర పరిశోధనలో కోసం: సీఐడీలో అత్యాధునిక కంప్యూటర్, షీ సైబర్ ల్యాబ్‌లను ప్రారంభించిన డీజీపీ సి.వి. ఆనంద్




సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో నేరాల స్వరూపం కూడా వేగంగా మారుతోందని, అలాంటి పరిస్థితుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించడమే సమర్థవంతమైన పోలీసింగ్‌కు మూల సూత్రమని రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. నేరనియంత్రణ, దర్యాప్తు, సైబర్ నేరాల ఛేదన, డేటా విశ్లేషణ వంటి రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో, హైదరాబాద్‌లోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు 'షీ సైబర్ ల్యాబ్'ను డీజీపీ శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత స్మార్ట్ క్రైమ్ అనాలిటిక్స్, డేటా మేనేజ్‌మెంట్, స్మార్ట్ కాన్ఫరెన్స్ సదుపాయాలతో రూపొందించిన ఈ నూతన వ్యవస్థ నేర పరిశోధన, డేటా విశ్లేషణ, బాధితుల అభిప్రాయాల సేకరణలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ సాంకేతిక వినియోగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ పోలీసులు వినూత్న ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ ఫోరెన్సిక్ దర్యాప్తు, డేటా ఆధారిత పోలీసింగ్, క్రైమ్ అనాలిటిక్స్ రంగాల్లో పోలీస్ శాఖ విశేష పురోగతి సాధించిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు నేరాలపై వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు నిరంతరం కొత్త సాంకేతిక వ్యవస్థలను అందుబాటులోకి తెస్తున్నామని, ఇటీవల ఏర్పాటు చేసిన 'టీ-స్పార్క్' వంటి సాంకేతిక బృందాలు పోలీసింగ్‌లో ఆధునిక విధానాలను ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. సీఐడీ కార్యాలయంలో ఆవిష్కరించిన ఈ స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్ అనేక అద్భుతమైన వినూత్న సదుపాయాలతో రూపొందింది. ఈ వ్యవస్థలో మాట్లాడుతున్న వ్యక్తిని కెమెరా స్వయంగా గుర్తించి, అతని వైపు తిరగడంతో పాటు ఆటోమేటిక్‌గా జూమ్ అవుతూ వీడియో, ఆడియో రికార్డింగ్ చేస్తుంది. సమావేశాల్లో చర్చించిన అంశాలను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా, మానిటర్ లేదా డిజిటల్ బోర్డుపై ఇచ్చిన సమాచారాన్ని గుర్తించి టెక్స్ట్, ఆడియో లేదా నివేదిక రూపంలోకి మార్చగల సామర్థ్యం దీనికి ఉంది. కృత్రిమ మేధస్సు సాయంతో సమాచారాన్ని విశ్లేషించి క్రైమ్ మ్యాపింగ్, డేటా ఫిల్టరింగ్, నేర ధోరణుల అధ్యయనం, కేసుల సమీక్ష వంటి ప్రక్రియలను మరింత వేగవంతంగా, ఖచ్చితంగా నిర్వహించవచ్చు. దీనితో పాటు బాధితులు, ఫిర్యాదుదారుల అభిప్రాయాలను కూడా డిజిటల్ రూపంలో నమోదు చేసి భద్రపరచడం ఈ వ్యవస్థ ప్రత్యేకత. దీనివల్ల కేసుల పురోగతి, దర్యాప్తు నాణ్యతపై సమగ్ర విశ్లేషణ చేయడం సులభమవుతుంది. అలాగే క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (సీసీటీఎన్ఎస్) వేదికలో కేసుల నమోదు, డేటా నిర్వహణ, విశ్లేషణ, ధృవీకరణ వంటి ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సాంకేతిక వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ ఆధునిక సాంకేతిక వ్యవస్థల ద్వారా నేర పరిశోధనలో ఖచ్చితత్వం పెరగడంతో పాటు దర్యాప్తు ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారుతుందని డీజీపీ సి.వి. ఆనంద్ విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తెలంగాణ పోలీసింగ్‌ను మరింత సాంకేతికంగా బలోపేతం చేయడంలో ఈ ల్యాబ్‌లు కీలక మైలురాయిగా నిలుస్తాయన్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో డీజీ ఏసీబీ మరియు సీఐడీ చారుసిన్హా, డీఐజీలు నవీన్ కుమార్, నారాయణ నాయక్, పరిమళ హనా నూతన్, ఎస్పీ మద్దిపాటి శ్రీనివాస్ మరియు పలువురు సీఐడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఉద్యోగి సూసైడ్ కేసులో ట్విస్ట్.. భారీ స్కామ్!



రంగారెడ్డి కలెక్టరేట్ ఉద్యోగి శ్రీధర్ బాబు ఆత్మహత్య కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జిల్లా ట్రైబల్ శాఖకు చెందిన సుమారు రూ. 33 లక్షల ప్రభుత్వ నిధులను అక్రమంగా ఇతర ఖాతాలకు మళ్లించినట్లు గుర్తించిన పోలీసులు, ఈ వ్యవహారంలో పాత్ర ఉన్నట్లు తేలిన నలుగురు తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. జూన్ 1న ఆత్మహత్యకు పాల్పడిన శ్రీధర్ బాబు తొలుత సాధారణ మరణంగా భావించి నప్పటికీ.. విచారణలో ప్రభుత్వ నిధుల దుర్వి నియోగం జరిగినట్లు తేలింది. జిల్లా ట్రైబల్ అధికారిణి సంతకాలను ఫోర్జరీ చేసి నిధులను స్వాహా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ అక్రమాలు ఆడిట్లో బయట పడతాయనే భయంతోనే ఆయన తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని భావిస్తున్నారు. ఈ కేసులో శంషాబాద్, హస్నాపూర్, పీర్జాదిగూడ, భువనగిరి శాఖలకు చెందిన నలుగురు తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లపై కేసులు నమోదు చేశారు. దాదాపు పదేళ్లుగా మూతపడి ఉన్న ఓ బ్యాంకు ఖాతాను తిరిగి తెరిపించి అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగంలో బ్యాంకు అధికారుల పాత్ర, నిర్లక్ష్యం, సహకారం ఎంత వరకు ఉందనే అంశాలపై పోలీసులు లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు.

# పెట్రోల్ బంకుల్లో బంకు వద్ద కండీషన్స్

దేశంలోని రిటైల్ పెట్రోల్ బంకుల నుంచి పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు భారీ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిషేధించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. సాధారణ విని యోగదారుల కోసం కేటాయించిన సబ్సిడీ చమురును రిటైల్ ధరతో కొనుగోలు చేస్తూ పారి శ్రామిక రంగాలు దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. చమురు మార్కెటింగ్ సంస్థలు పరిశ్రమలకు, భారీ రవాణా సంస్థలకు విక్రయించే 'బల్క్' ఇంధన ధరలకు.. సాధారణ ప్రజలు బంకుల్లో కొనే రిటైల్ ధరలకు చాలా తేడా ఉంది. బల్క్ ధరలు మార్కెట్ రేట్లకు అనుగుణంగా ఎక్కువగా ఉన్న సమయంలో కొన్ని పరిశ్రమలు, ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు, ఫ్యాక్టరీలు నేరుగా పెట్రోల్ బంకులకు వచ్చి ట్యాంకర్ల ద్వారా తక్కువ ధరకే డీజిల్, పెట్రోల్ను తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వ రంగ చమురు సంస్థలకు భారీగా ఆదాయ నష్టం వాటిల్లుతోంది.

కొత్త నిబంధనలు ఇలా ఉన్నాయి..

పరిశ్రమలు, మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్లు, మాల్స్, మైనింగ్ కంపెనీలు, పెద్ద కమర్షియల్ కాంప్లెక్సు తమ పవర్ జనరేటర్లు, సొంత అవస రాల కోసం బంకుల నుంచి పెద్ద మొత్తంలో ఇంధనాన్ని తీసుకెళ్లకూడదు. అలాంటి బల్క్ కస్టమర్లు ఇకపై నేరుగా చమురు మార్కెటింగ్ సంస్థల ద్వారానే డీజిల్, పెట్రోల్ను బుక్ చేసుకుని, సదరు కమర్షియల్ ధరలకే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను ఉల్లంఘించి భారీ ట్యాంకర్లు, బారెల్స్‌ ఇండస్ట్రీలకు ఇంధనాన్ని నింపే పెట్రోల్ బంకుల డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వం హెచ్చరించింది.



# ఉద్యోగులను తక్కువ చేసి చూస్తే ఊరుకోం : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఉద్యోగులకు తక్కువ చేసి చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి .దేవీప్రసాద్, టీఎన్జీవో అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్‌తో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ మొండి వైఖరి వల్ల తెలంగాణలో 10 నుంచి 15 లక్షల కుటుంబాల ఉద్యోగులు, పెన్షన్ దారులు ఆందోళనలో ఉన్నారని ఆరోపించారు. హెల్త్ కార్డ్స్ ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని మండి పడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర యేండ్లలో ఇంతవరకు ఉద్యోగులకు, పెన్షన్ దారులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వలేదని ఆరోపించారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులు,కాంట్రాక్టు ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావడం లేదని అన్నారు.హెల్త్ కార్డ్స్ ఇష్యూపై కమిటీ వేశారే తప్పా హెల్త్ కార్డ్స్ మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు.కమిటీ ముఖ్యమంత్రి మాట వినడం లేదా? ముఖ్యమంత్రి మాట కమిటీ వినడం లేదా అర్థం కావడం లేదని విమర్శించారు. పీఆర్సీ 6 నెలల్లో క్లియర్ చేస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదని అన్నారు.బీఆర్ఎస్ హయంలో ఉద్యోగులను కాపాడుకున్నామని వెల్లడించారు.ఒక్కో ఉద్యోగి నుంచి నెలకు 2 వేల నుంచి 3 వేల వరకు డబ్బులు కట్ అవుతున్నాయి. ఉద్యోగి జీతం నుంచి డబ్బులు కట్ చేయమని ఈ ప్రభుత్వానికి చెప్పింది ఎవరని ప్రశ్నించారు. ఉద్యోగులను తక్కువ చేసి చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆరోగ్యం విషయంలో ఉద్యోగులు చనిపోతే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. జూన్ 1 నుంచి హెల్త్ కార్డ్స్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు.

## కలిసొచ్చే ఉద్యోగ సంఘాలతో పోరాటం : మాజీ చైర్మన్ జి .దేవీప్రసాద్

హెల్త్ కార్డ్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గందరగోళం సృష్టిస్తుందని దేవి ప్రసాద్ అన్నారు.ఉద్యోగి సమ్మతి లేకుండా జీతం కట్ చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వినిపించుకోవడం లేదని తెలిపారు. కేసీఆర్ పరిపాలనలో అంగన్‌వాడీ వర్కర్స్ కు ఏ రాష్ట్రంలో లేని విధంగా జీతాలు ఇచ్చారని గుర్తు చేశారు.

# 12 ఏళ్ల ఎగుమతి ఆధారిత వృద్ధి ప్రస్థానాన్ని వెల్లడించిన వాణిజ్య శాఖ

### అంతర్జాతీయంగా లభిస్తున్న సరికొత్త అవకాశాలను తెలంగాణ అందుకోవాలని పిలుపు

### విధానపరమైన సంస్కరణలు, మార్కెట్ల విస్తరణ, డిజిటల్ వ్యాపార సదుపాయాల ద్వారా దాదాపు రెట్టింపు వృద్ధితో 2025-26 నాటికి 860 బిలియన్ డాలర్లు దాటిన భారతీయ ఎగుమతులు

భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన వాణిజ్య శాఖ, ఏపీఈడీఏ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించింది.వాణిజ్య శాఖ సాధించిన 12 ఏళ్ల విజయాలు – తెలంగాణ నుంచి ఎగుమతుల పెంపుపై అవగాహన కార్యక్రమం అనే అంశంపై జరిగిన ఈ సమావేశంలో ఎగుమతి దారులు, పరిశ్రమల ప్రతినిధులు, వ్యాపార ప్రోత్సాహక సంస్థలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.ఈ సదస్సులో భారత ప్రభుత్వ వాణిజ్య శాఖ ఈపీ(అగ్రి) విభాగం ఆర్థిక సలహాదారు ప్రియా పి. నాయర్ మాట్లాడారు. గత 12 ఏళ్లుగా వాణిజ్య శాఖ నిరంతర విధాన సంస్కరణలు, ఎగుమతుల ప్రోత్సాహక చర్యలు, కొత్త మార్కెట్ల అన్వేషణ, డిజిటల్ మార్పుల ద్వారా అంతర్జాతీయ వ్యాపారంలో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిందని ఆమె చెప్పారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అనిశ్చితులు ఉన్నప్పటికీ వస్తువులు, సేవల ఎగుమతుల్లో సాధించిన బలమైన వృద్ధి కారణంగా భారతదేశ మొత్తం ఎగుమతులు 2013–14లో 468 బిలియన్ డాలర్లు ఉండగా, 2025–26 నాటికి 860 బిలియన్ డాలర్లు దాటి దాదాపు రెట్టింపు అయ్యాయని ఆమె స్పష్టం చేశారు. ఈ కాలంలో ఇంజనీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఔషధాలు (ఫార్మా), సముద్ర ఉత్పత్తులు, దుస్తులు, వ్యవసాయ ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, రత్నాలు–ఆభరణాల రంగాలు భారీ వృద్ధిని నమోదు చేశాయని. సేవల ఎగుమతులు సైతం దేశ ఆర్థిక విస్తరణకు చోదకశక్తిగా మారాయని ఆమె పేర్కొన్నారు.ట్రేడ్ కనెక్ట్, డిజిటల్ ట్రేడ్ ఇంటెలిజెన్స్ వేదికలు.. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు(ఎంఎస్ఎంఈ) అందిస్తున్న ప్రత్యేక మద్దతు వంటి కార్యక్రమాల ద్వారా వాణిజ్య శాఖ వ్యాపార సదుపాయాలను మరింత సులభతరం చేసిందని ప్రియా పి. నాయర్ వివరించారు. దీంతో పాటు వివిధ దేశాలతో స్వేచ్ఛా వ్యాపార ఒప్పందాలను(ఎఫ్‌టీఏ) కుదుర్చుకోవడం ద్వారా ఎగుమతిదారులకు కొత్త మార్కెట్ అవకాశాలను కల్పించినట్లు చెప్పారు.నాణ్యతా ప్రమాణాలు, ట్రేసిబిలిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, భాగస్వాముల సమన్వయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ వ్యాపార, ఎగుమతుల కేంద్రంగా మార్చడానికి బలమైన పునాది పడిందని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా తెలంగాణ వాణిజ్య శాఖ కార్యదర్శి, జాతీయ పసుపు బోర్డు ప్రతినిధి ఎన్. భవానిశ్రీ, ఐఏఎస్ మాట్లాడుతూ.. భారతదేశం ఏటా దాదాపు 12 మిలియన్ మెట్రిక్ టన్నుల సుగంధ ద్రవ్యాలను ఉత్పత్తి చేస్తోందని, అయితే అందులో 13 శాతం మాత్రమే ఎగుమతి అవుతోందని చెప్పారు. తద్వారా అంతర్జాతీయ మార్కెట్లలో మనకు ఇంకా ఎంతో వృద్ధి లభించే అవకాశం ఉందనే విషయం తెలుస్తోందన్నారు. భారతదేశ వ్యవసాయ ఎగుమతుల్లో సుగంధ ద్రవ్యాల వాటా 8 శాతానికి పైగా ఉందని, ప్రపంచంలోనే వీటిని అత్యధికంగా ఉత్పత్తి చేసే, వినియోగించే, ఎగుమతి చేసే దేశంగా భారతదేశం కొనసాగుతోందని ఆమె వివరించారు.ప్రత్యేక ఆర్థిక మండళ్ల(సెజ్) భాగస్వామ్యాన్ని వివరిస్తూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ వ్యాప్తంగా దాదాపు 40 కార్యాచరణ సెజ్‌లు పనిచేస్తున్నాయని, వీటి నుంచి ఎగుమతులు దాదాపు




రూ. 15 లక్షల కోట్లకు చేరాయని ఆమె తెలిపారు. తెలంగాణలోని సెజ్‌లు ఔషధాలు, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ రంగ తయారీకి ప్రధాన కేంద్రాలుగా మారాయన్నారు. సెజ్‌లు, ఎగుమతి ఆధారిత విభాగాలు(ఈఓయూ) సుంకం లేని దిగుమతులు, సరళీకృత కస్టమ్స్ విధానాలు, సింగిల్ విండో అనుమతులు వంటి ప్రయోజనాలను అందిస్తూ వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తున్నాయని, ఎగుమతి సామర్థ్యాన్ని పెంచుతున్నాయని ఆమె పేర్కొన్నారు.ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ కె. రాజా భాను మాట్లాడుతూ.. భారతీయ ఔషధ ఉత్పత్తులు ఇప్పుడు 190కి పైగా దేశాలకు చేరుతున్నాయని, ప్రపంచంలోని మొదటి 25 అత్యుత్తమ జెనరిక్ మందులలో పది భారతదేశం నుంచే సరఫరా అవుతున్నాయని చెప్పారు. ఇది దేశ తయారీ రంగ ప్రతిభను, నాణ్యతా ప్రమాణాలను, శాస్త్రీయ సామర్థ్యాలను ప్రతిబింబిస్తోందని, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ సరఫరాదారుగా భారతదేశ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తోందని ఆయన అన్నారు. ఏపీఈడీఏ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్. పి. నాయుడు మాట్లాడుతూ.. భారతదేశ వ్యవసాయ ఎగుమతుల రంగంలో తెలంగాణ వాటా నిరంతరం పెరుగుతోందన్నారు. బాస్మతీయేతర బియ్యం ఎగుమతుల్లో రాష్ట్రం రూ. 8,000 నుంచి 10,000 కోట్ల వరకు సహకారం అందిస్తోందని చెప్పారు. రవి ఫుడ్స్, కరాచీ బేకరీ వంటి సంస్థల ద్వారా తెలంగాణ ఒక ప్రధాన బేకరీ ఉత్పత్తుల ఎగుమతి కేంద్రంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. భౌగోళిక గుర్తింపు(జీఐ) పొందిన బంగినపల్లి మామిడి పండ్ల ఎగుమతులకు ఏపీఈడీఏ అందిస్తున్న మద్దతు, ట్రేస్‌నెట్ ద్వారా సేంద్రీయ వ్యాపార ప్రోత్సాహం, ఎగుమతి మౌలిక సదుపాయాలు, నాణ్యత పరీక్షా కేంద్రాల కోసం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ఆయన వివరించారు.ఈసీజీసీ ప్రతినిధి సురేష్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ వ్యాపారంలో వాణిజ్య, రాజకీయ నష్టాలకు వర్తించే క్రెడిట్ ఇన్సూరెన్స్ సౌకర్యాల ద్వారా ఎగుమతిదారులకు చెల్లింపుల నష్టాల నుంచి రక్షణ కల్పించడంలో తమ సంస్థ పాత్రను వివరించారు. విదేశీ కొనుగోలుదారులను అంచనా వేయడంలో, క్రెడిట్ పరిమితులను పొందడంలో, చెల్లింపులు జరగని పక్షంలో రక్షణ పొందడంలో ఈసీజీసీ ఎగుమతిదారులకు సహాయం చేస్తుందని చెప్పారు. ఎంఎస్ఎంఈల కోసం రూపొందించిన ప్రత్యేక ఉత్పత్తులు, ఒకే కొనుగోలుదారు నష్టాలు, షిప్‌మెంట్‌కు ముందు ఉండే నష్టాలు, దేశీయ వ్యాపార క్రెడిట్ గురించి ఆయన వివరించారు. నష్టాల నిర్వహణ, క్లెయిమ్‌ల సకాలంలో పరిష్కారానికి డాక్యుమెంటేషన్, నిబంధనల పాటించడం, సకాలంలో వివరాలు ప్రకటించడం చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(డీజీఎఫ్‌టీ) డాక్టర్ సంపత్ కుమార్, ఐటీఎస్ మాట్లాడుతూ.. విదేశీ వాణిజ్య విధానం కింద అమలు చేస్తున్న కీలక ఎగుమతి ప్రోత్సాహక చర్యలను వివరించారు. ఎగుమతిదారుల కోసం డిజిటల్ సేవలు, ఎఫ్‌టీఏల కింద లభించే ప్రయోజనాలు, ఈ–కామర్స్ వేదికల ద్వారా ఎంఎస్ఎంఈలకు లభించే మద్దతు, ఆర్థిక సహాయ పథకాలు, భారతీయ వ్యాపారాలు తమ అంతర్జాతీయ పరిధిని విస్తరించుకోవడానికి ఉద్దేశించిన వ్యాపార సదుపాయాల కార్యక్రమాల గురించి ఆయన మాట్లాడారు.ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు వాణిజ్య శాఖ, ఏపీఈడీఏ, డీజీఎఫ్‌టీ, ఈసీజీసీ, ఇతర వ్యాపార ప్రోత్సాహక సంస్థలతో చురుగ్గా పాలుపంచుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రభుత్వ అవగాహన, సామర్థ్య పెంపుదల కార్యక్రమాల్లో పాల్గొంటూ, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు.ఎగుమతులను పెద్ద ఎత్తున పెంచడానికి, ఉపాధిని సృష్టించడానికి, భారతదేశాన్ని ప్రపంచ వ్యాపార శక్తిగా మార్చే ప్రయాణంలో భాగస్వాములు కావడానికి నాణ్యతా ప్రమాణాలు, ధ్రువీకరణ పత్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.




# సర్టిఫికెట్లు ఆపితే చర్యలు తప్పవు: ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టు ఘాటు హెచ్చరిక

### రాష్ట్రంలోని విద్యార్థులకు తెలంగాణ హైకోర్టు బిగ్ రిలీఫ్ఇచ్చింది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదనే సాకుతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను తమ వద్దే ఉంచుకునే ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తిరిగి పొందేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు




ప్రత్యేకంగా ఒక ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు సూచించింది. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు మానవ హక్కుల కమిషన్, హైకోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొనడం తీవ్ర ఆందోళన కరమని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇటువంటి వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఒక స్పష్టమైన వ్యవస్థ అత్యంత అవసరమని అభిప్రాయపడింది.

**కోర్టు విచారణ వివరాలు:**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్యపై 'అసీమ్' (అసోసియేషన్ ఫర్ సోషల్ అండ్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అండ్ ఇస్లామిక్ స్టూడెంట్స్) దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై గురువారం ప్రధాన న్యాయమూర్తి అపరేశ్ కుమార్ సింగ్, న్యాయమూర్తి మహ్మద్ మొయినుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపిస్తూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్య కేవలం మైనారిటీ విద్యార్థులకే పరిమితం కాదని, వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులందరినీ ప్రభావితం చేస్తోందని కోర్టుకు తెలిపారు. ఈ అంశంలో సంబంధిత అన్ని సంక్షేమ శాఖల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. ఉభయ పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం, సంబంధిత సంక్షేమ శాఖలను కూడా ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, సర్టిఫికెట్ల విడుదల అంశాల్లో ప్రభుత్వం తక్షణమే ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

### కమిషనర్ కె. శివకుమార్ నాయుడు ఆదేశం

మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్,పాలమూరు–రంగారెడ్డి, దిండి ఎత్తిపోతల వంటి ప్రధాన సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం , పరిహారం చెల్లింపుల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రెవెన్యూ పునరావాసం, పునర్ఉపాధి మరియు భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను త్వరితగతిన పరిష్కరించి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు కలెక్టరేట్‌కు విచ్చేసిన కమిషనర్‌కు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) అనంత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) సునీల్ ఘన స్వాగతం పలికారు.అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కమిషనర్ శివకుమార్ నాయుడు అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుర్తి, పాలమూరు–రంగారెడ్డి, దిండి ఎత్తిపోతల పథకాల ప్రస్తుత పురోగతిపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. భూసేకరణ ప్రక్రియ, అవార్డుల జారీ, బాధితులకు అందాల్సిన పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలతో పాటు వివిధ కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టుల అమలులో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను వెంటనే గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలంటే అన్ని శాఖల




అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఎలాంటి ఆలస్యానికి తావులేకుండా భూసేకరణ ప్రక్రియను ముగించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కందుకూరు, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఈఈలు), ఆమనగల్లు, మాడ్గుల్ తహసీల్దార్లు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొని, ప్రాజెక్టుల వారీగా తాజా నివేదికలను కమిషనర్‌కు సమర్పించారు.

# పోలీసుల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి





పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12

రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో అర్మ్‌డ్ సిబ్బందికి వారాంత పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు కమాండర్‌గా అడ్మిన్ ఆర్ఐ శేఖర్ వ్యవహరించగా, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శనను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధుల నిర్వహణకు శారీరక దారుఢ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏ బాధ్యతనైనా సమర్థవంతంగా నిర్వర్తించగలమని పేర్కొన్నారు. నిత్య విధులతో పాటు ఎన్నికల విధుల్లోనూ కష్టపడి పనిచేసిన సిబ్బందిని అభినందించిన కమిషనర్, సుమారు వంద మంది సిబ్బంది పాల్గొని పరేడ్‌ను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, విశ్రాంతి, వ్యాయామం వంటి అంశాలపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ



కోసం కమిషనరేట్ పరిధిలో తరచూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, త్వరలో మరో మెగా మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వివిధ వైద్య నిపుణులను అందుబాటులోకి తీసుకువచ్చి సిబ్బందికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది పరేడ్‌లో చురుకుగా పాల్గొనడాన్ని అభినందించిన కమిషనర్, పోలీస్ యూనిఫాంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, బాధ్యతలు, అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పురుషులు, మహిళలు సమానంగా పనిచేస్తూ శాఖ ప్రతిష్ఠను పెంచాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మహిళా పోలీసుల కోసం ప్రత్యేక ప్లాటూన్ల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. సిబ్బంది మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండటం వల్ల ఫిట్‌నెస్, పనితీరు, టర్నౌట్ మరింత మెరుగుపడుతాయని పేర్కొన్నారు. పరేడ్‌లో కొన్ని సాంకేతిక అంశాల్లో సమన్వయం మెరుగుపర్చాల్సిన అవసరం ఉన్నప్పటికీ, మొత్తం ప్రదర్శన సంతృప్తికరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ పరేడ్‌లో ఆర్ఐలు దామోదర్, శేఖర్, మల్లేష్, రమేష్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, వెంకట్, శివ, పోచలింగం తదితర అర్మ్‌డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12

పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్ కార్యక్రమమని, ప్రతి శనివారం కమిషనరేట్‌లో పోలీస్ సిబ్బందిని కలుస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శుక్రవారం రామగుండం కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్ సిబ్బంది, అధికారుల కోసం పోలీస్ దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన





పోలీస్ కమిషనర్ ఏఆర్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి వృత్తిపరమైన అనుభవాలు, సమస్యలు, వినతులను ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏదైనా సమస్యను దర్బార్‌లో చెప్పేందుకు ఇబ్బందిగా అనిపిస్తే కార్యాలయానికి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనమందరం ఒక కుటుంబమని, సమన్వయంతో, క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించడం ద్వారా రామగుండం కమిషనరేట్‌కు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచి ప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అధికారులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. సిబ్బంది చేయాల్సిన విధులు, చేయకూడని పనులపై పలు సూచనలు చేసిన కమిషనర్, చెడు వ్యసనాలు, చెడు స్నేహాలకు అలవాటు పడి విధుల్లో నిర్లక్ష్యం వహించినా లేదా శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రవర్తించినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ, యూనిఫామ్‌పై గౌరవం ఉంటే చట్టవ్యతిరేక పనుల వైపు ఆలోచనలు రావని పేర్కొన్నారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. దీంతో మానసిక, శారీరక ఒత్తిళ్ల నుంచి దూరంగా ఉండవచ్చన్నారు. కుటుంబ సభ్యులు, పిల్లలతో సమయం గడపాలని, వ్యక్తిగత కారణాలతో ఏర్పడే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని తెలిపారు. కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రతి శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పనిచేసే సిబ్బందిని కలుస్తామని, ఏవైనా సమస్యలు లేదా వినతులు ఉన్నట్లయితే కార్యాలయానికి వచ్చి నేరుగా కలవవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, సంపత్, ఆర్ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం.. రూ.1.00 కోట్ల విలువైన గంజాయి ధ్వంసం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12

గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 53 కేసుల్లో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న 200.465 కిలోల గంజాయిని ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కోర్టు అనుమతితో ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. న్యాయాధికారుల సమక్షంలో కేసు ప్రాపర్టీ నుంచి ఎఫ్ఎస్ఎల్ పరీక్షల కోసం నమూనాలు సేకరించి, మిగిలిన గంజాయిని కమిషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లి గ్రామంలోని వెంకటరమణ ఇన్‌సినిరేటర్స్‌లో దహనం చేసినట్లు తెలిపారు. మొత్తం 53 కేసులకు సంబంధించిన 200.465 కిలోల ఎండు గంజాయితో పాటు 34 గంజాయి మొక్కలను ఇన్‌సినిరేషన్ ప్రక్రియ ద్వారా ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ధ్వంసం చేసిన గంజాయి, గంజాయి మొక్కల మొత్తం విలువ రూ.1,00,23,250 ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలీస్ కమిషనర్, ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై అత్యంత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం నిబంధనల ప్రకారం నమోదైన కేసులకు సంబంధించిన గంజాయిని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. కొంతమంది అక్రమార్జన కోసం గంజాయి సాగు, సరఫరా, రవాణా, విక్రయాలు నిర్వహిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ డ్రగ్ కంట్రోల్ టీమ్స్, నార్కోటిక్ విభాగం సిబ్బంది ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించే లేదా సేవించే వారి వివరాలను పోలీసులకు అందిస్తే సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలై వాటిని సేవించే వారిపైనా చట్టపరమైన కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జైపూర్ ఏసీపీ ఎ. వెంకటేశ్వర్లు, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు బాబురావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# మంథని సీఐగా బుద్దే స్వామి బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12



మంథని పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బుద్దే స్వామి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుద్దే స్వామి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. చట్టం, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మంథని పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత అంశాలపై ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని బుద్దే స్వామికి శుభాకాంక్షలు తెలిపారు.

# యువ కాంగ్రెస్ నాయకుడు ఆరెల్లి మహేందర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తొట్ల తిరుపతి యాదవ్



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12

రామగిరి మండలానికి చెందిన తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క--కొమురయ్య గౌడ్ ద్వితీయ పుత్రుడు, యువ కాంగ్రెస్ నాయకుడు ఆరెల్లి మహేందర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని ఆరెల్లి మహేందర్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన రాజకీయ, సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహేందర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12



అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ దొడ్డ గీత సోదరుడు ఎలిమిల్ల సమ్మయ్య ఇటీవల హుజూరాబాద్‌లో మరణించగా, వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మండల మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ ..ఓ భూతం లాంటిది

చట్టం ముసుగులో దెబ్బకొట్టే యంత్రం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం,

ఎస్ఐఆర్ సర్ ఆనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్టాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ది పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి?పారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## థియేటర్లలో సంచలనం సృష్టించిన ‘కరుప్పు’..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, హీరోయిన్ త్రిష కాంబినేషన్‌లో తెరకెక్కిన ఫాంటసీ కోర్ట్‌రూమ్ డ్రామా ‘కరుప్పు’ థియేటర్లలో భారీ విజయాన్ని అందుకున్న తర్వాత ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. తెలుగులో ‘వీరభద్రుడు’ పేరుతో విడుదలైన ఈ చిత్రం జూన్ 12 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది.కొంతకాలంగా సరైన కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు ‘కరుప్పు’ రూపంలో భారీ విజయాన్ని దక్కింది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన అందుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించింది. కేవలం పాజిటివ్ టాక్‌తోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 304 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి సూర్య కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది



## ‘పెద్ది’ హిట్ అయినా జాన్వీకి మైనస్.. ఆమె రెమ్యునరేషన్‌పై చర్చ



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన రూరల్ స్పోర్ట్స్ డ్రామా ‘పెద్ది’ బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత భిన్నమైన పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా ఆయన నటన, ఎమోషనల్ సన్నివేశాలు, స్పోర్ట్స్ ఎలిమెంట్స్ సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. అయితే సినిమా విజయంతో పాటు హీరోయిన్ జాన్వీ కపూర్ పాత్రపై మాత్రం పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రేక్షకులతో పాటు సినీ విశ్లేషకుల నుంచి కూడా ఆమె పాత్రకు ఆశించిన స్థాయిలో స్పందన రాలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కథలో ఆమె పాత్రకు సరైన ప్రాధాన్యం లేదని, పాత్ర రూపకల్పన బలహీనంగా ఉందని సోషల్ మీడియాలో అనేక విమర్శలు వినిపిస్తున్నాయి.



## ఆ మ్యాజిక్ తెరపై చూస్తారు

‘14ఏండ్ల తర్వాత సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన సినిమా ‘సింగ్ గీతం’. ఇది ఆయన 40ఏండ్ల కల. ఇలాంటి సినిమాని ఇప్పటివరకూ ప్రపంచం ఎరుగదు. ఇది సింగీతం శైలి కొత్త ప్రయోగం. పదిఏండ్ల వయసులో ‘ఆదిత్య 369’ సినిమా చూసి స్ఫూర్తి పొందాను. ఏడాది పాటు సింగీతంగారితో ప్రయాణించి, ఇలాంటి విభిన్నమైన సినిమాలు ఎలా చేయాలో నేర్చుకున్నాను. రేపటి నుంచి ఈ సినిమా లైఫ్ మొదలు కానున్నది. తప్పకుండా అందరికీ నచ్చుతుంది’ అని నిర్మాత నాగ్ అశ్విన్ నమ్మకం వ్యక్తంచేశారు. ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు డైరెక్షన్‌లో ఆయన నిర్మించిన ఫాంటసీ కామెడీ మ్యూజికల్ ఫిల్మ్ ‘సింగ్ గీతం’. ఆయాన్, అహల్య బమ్రూ, శాలిని కొండెపుడి ప్రధాన పాత్రధారులు. దేవిశ్రీప్రసాద్ స్వరాలందించిన ఈ చిత్రం ఈ శుక్రవారం విడుదల కానున్నది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో విలేకరులతో నాగ్ అశ్విన్ మాట్లాడారు



## ఆమె మాటలు మార్పుతెచ్చాయి

హీరోయిన్ల మధ్య వృత్తిపరమైన పోటీ సహజం. వ్యక్తిగతంగా కూడా వారిమధ్య ఈర్ష్యాద్వేషాలుంటాయని కొందరు అంటుంటారు. ఈ నేపథ్యంలోనే.. స్నేహబంధాలు కూడా తమలో బలంగా ఉంటాయని నిరూపించిన నాయికలు కూడా కొందరున్నారు. వారిలో అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి ముందు వరుసలో ఉంటారు. మలయాళం సినిమా ‘ప్రేమమ్’తో వీరిద్దరూ ఒకేసారి సక్సెస్ అందుకున్నారు. అప్పట్నుంచీ వీరి మధ్య బలమైన స్నేహబంధం ఏర్పడిందని చాలామందికి తెలీదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సాయిపల్లవితో తన అనుబంధాన్ని నెమరువేసుకున్నది అనుపమ పరమేశ్వరన్. ‘తను నాకు ఫ్రెండ్ మాత్రమే కాదు. నా శ్రేయోభిలాషి కూడా.

## ఇది గుండెల్ని పిండేసే జోనర్!

‘దీవాన’ హృదయాన్ని కదిలించే ప్రేమకథా చిత్రమని, క్లైమాక్స్‌లో ప్రతీ సీన్ కన్నీళ్లు పెట్టిస్తుందని చెప్పారు అగ్ర నిర్మాత అల్లు అరవింద్. గురువారం జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హర్షిత్ రెడ్డి, స్నేహ మణిమేగలై జంటగా నటిస్తున్న ఈ సినిమా ద్వారా శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 19న విడుదలకానుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ..ఈ సినిమాలో వన్‌సైడ్ లవ్‌తో సమానంగా పేరెంట్స్ లవ్ ఉంటుందని, తెలంగాణ నుంచి పదిమంది యాక్టర్స్‌ని తీసుకున్నామని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులు‘ఇది వన్‌సైడ్‌లో నడిచే లవ్‌స్టోరీ. జోనర్ ఏంటని అడిగితే గుండెల్ని పిండేసే జోనర్ అని చెప్పొచ్చు. ఇందులోని ప్రేమికులు ఏడిపిస్తారు, నవ్విస్తారు. మనల్ని ప్రేమలో పడేలా చేస్తారు’ అని నిర్మాతలు వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి తెలిపారు. ఇదొక టైమ్‌లెస్ లవ్‌స్టోరీ అని, ఇలాంటి కాన్సెప్ట్‌తో తెలుగులో ఇప్పటివరకూ సినిమా రాలేదని హీరో హర్షిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో విశ్వక్‌సేన్, నిర్మాత ధీరజ్ మొగిలినేని తదితరులు పాల్గొన్నారు

## డబ్బుకీ, సమయానికీ న్యాయం చేసే సినిమా



సమంత ప్రధాన పాత్ర పోషించి, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరులతో కలిసి నిర్మించిన ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘మా ఇంటి బంగారం’. నందినీరెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికెట్ జారీ అయింది.ప్రేక్షకులు పెట్టే డబ్బుకీ, వెచ్చించే సమయానికీ న్యాయం చేసే సినిమా ఇదని సమంత హామీ ఇస్తున్నారు. గౌతమి, శ్రీముఖి, ఆనంద్, లక్ష్మి, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజూష, దిగంత్, గుల్షన్ దేవయ్య ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, కథనం, రాజ్ నిడిమోరు, వసంత్ మరింగంటి, సీతా మీనన్, కెమెరా: ఓం ప్రకాశ్, సంగీతం: సంతోష్ నారాయణన్, నిర్మాణం: ట్రలాలా మూవింగ్ పిక్చర్స్.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు: సర్పంచ్ పల్లె మాధవి నారాయణ




పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12

ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తోందని కమాన్‌పూర్ మండలం పెంచికలపేట సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు. శుక్రవారం పెంచికలపేట ప్రాథమికోన్నత పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, షూస్ తదితర సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధించబడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చొప్పరి శేఖర్, చింతల శ్రీనివాస్, కొత్తపల్లి సతీష్, నాగరాజు, ఉపాధ్యాయులు శంషుద్దీన్, శంకర్, గౌస్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ హైదరాబాద్‌లో సీటు సాధించిన కమాన్‌పూర్ విద్యార్థిని పొన్నం రాజ మేఘన

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 11



కమాన్‌పూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని పొన్నం రాజ మేఘన ఐఐటీ హైదరాబాద్‌లో సీటు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. దేశవ్యాప్తంగా నవోదయ విద్యాలయాల విద్యార్థులు పోటీ పడిన ఎంపిక ప్రక్రియలో తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థినిగా ఆమె గుర్తింపు పొందింది. టీజీ ఈసెట్--2026లో రాష్ట్ర స్థాయిలో 3452వ ర్యాంకు సాధించిన రాజ మేఘన, కమాన్‌పూర్ గ్రామానికి చెందిన పొన్నం పరశురాములు--సువర్ణ దంపతుల కుమార్తె. ఆమె సిర్పూర్ కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసి తన ప్రతిభతో ఈసెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి ఐఐటీ హైదరాబాద్‌లో ప్రవేశానికి అర్హత పొందింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ తమ ప్రతిభను చాటగలరని రాజ మేఘన నిరూపించింది. క్రమశిక్షణతో కూడిన చదువు, నిరంతర శ్రమ, స్పష్టమైన లక్ష్యంతో ఆమె ఈ విజయాన్ని అందుకోవడం విశేషం. తీవ్ర పోటీ నడుమ దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పోటీ పడగా ఐఐటీ హైదరాబాద్‌లో సీటు సాధించడం ఆమె ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. రాజ మేఘన విజయంపై గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ నేపథ్యం ఉన్నప్పటికీ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని ఆమె నిరూపించిందని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా రాజ మేఘన మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, సమయపాలనతో కూడిన ప్రణాళికాబద్ధమైన చదువే తన విజయానికి కారణమని తెలిపింది. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవడమే తన లక్ష్యమని పేర్కొంది. కమాన్‌పూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, విద్యార్థి సంఘాలు రాజ మేఘనకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించాయి.

## పదోతరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు గోపా ప్రతిభా పురస్కారాలు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12

పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను ప్రోత్సహించేందుకు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ముందుకొచ్చింది. పెద్దపల్లి జిల్లాకు చెందిన పదో తరగతి విద్యార్థుల్లో 500కు పైగా మార్కులు సాధించిన వారికి ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. పురస్కారాలకు అర్హులైన విద్యార్థులు తమ మార్కుల మెమోలు, అవసరమైన వివరాలను జూన్ 13 మధ్యాహ్నం 12 గంటలలోపు గోపా మంథని డివిజన్ అధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మెడగోని రాజమౌళి గౌడ్ మరియు మంథని డివిజన్ ప్రధాన కార్యదర్శి మారగోని శంకర్ గౌడ్‌కు పంపించాలని సూచించారు. గడువులోగా అందిన దరఖాస్తులను మాత్రమే పరిశీలించి ఎంపిక చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు జూన్ 14న ఆదివారం ఉదయం 10 గంటలకు గోదావరిఖనిలోని సాయిలీలా రెసిడెన్సీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిభా పురస్కారాలు, షీల్డ్స్ ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గౌడ సంఘ నాయకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడం, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గోపా ప్రతినిధులు వెల్లడించారు.






## పెద్దమ్మ ఆలయానికి ఇబ్బంది లేకుండా ప్రహరీ గోడ నిర్మించాలి: ముదిరాజ్ సంఘం నాయకులు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12



గుండారం గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కమాన్‌పూర్ మండలం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. పాత ఐబీ బంగ్లా ప్రాంతంలో సమ్మక్క--సారలమ్మ, ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయంతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించబడినట్లు తెలిపారు. ప్రస్తుతం కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.9 లక్షలు మంజూరవడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణ పనులకు అధికారులు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. అయితే ప్రతిపాదిత ప్రహరీ గోడ నిర్మాణం వల్ల బోనాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, అందువల్ల ప్రహరీ గోడను లోపలి వైపున జరిపి నిర్మించాలని కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు కందుల ఓదెలు, ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు, ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యుడు పిడుగు ఎల్ఐసీ సది, నాయకులు జంగిలి కనకయ్య, పిడుగు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిని నామరూపాలు లేకుండా చేసేందుకు కుట్రలు: కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12



సింగరేణి సంస్థను నామరూపాలు లేకుండా చేయడానికే దుర్మార్గమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. శుక్రవారం రామగుండం ఆర్జీ-1 ఓసీపీ-5లో బొగ్గు నిల్వలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, టీజీబీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థలో వరుస కుంభకోణాలతో సంస్థనే ప్రశ్నార్థకం చేసేలా దోపిడీ జరుగుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓబీ కాంట్రాక్టులు, సోలార్



పవర్ ప్లాంట్లు, డెటోనేటర్ కాంట్రాక్టులు, పవర్ ప్రాజెక్టుల విషయంలో కుంభకోణాల పరంపర కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణి వెబ్‌సైట్‌లో ఉన్న అధికారిక లెక్కల ప్రకారం ఆర్జీ-1 ఓసీపీ-5లో ఆరు లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వ ఉందని, సంస్థ వ్యాప్తంగా 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు పేర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం మూడు లక్షల అరవై వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉందని చెబుతున్నప్పటికీ, వాస్తవానికి మట్టి పెల్లలు, బండలు, పనికిరాని పదార్థాలను కుప్పలుగా వేసి బొగ్గుగా చూపించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇక్కడ 50 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు కూడా ఉన్నట్లు కనిపించడం లేదని పేర్కొన్నారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వ ఉందనేది ఒక ఫేక్ అని, నిల్వలు చూపిస్తున్న ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందని ఆరోపించారు. ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని, లేని బొగ్గును ఎలా సృష్టించారో ప్రభుత్వం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని వృథా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సింగరేణి ప్రజల ఆస్తి కాబట్టి దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇటీవల గోదావరిఖనికి వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిపెండెంట్ ఉద్యోగాల అంశాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు. నాలుగు వందల మంది కార్మికులను అన్‌ఫిట్ పేరుతో ఉద్యోగాలకు దూరంగా ఉంచుతున్న విషయాన్ని వెల్లడించడంతో అధికారులు అప్రమత్తమయ్యారని, రెండు రోజుల్లో వారికి నియామక పత్రాలు అందజేసేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. సింగరేణిలో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న వరుస కుంభకోణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.



## మంత్రి శ్రీధర్‌బాబుపై విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు: కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 12

మంథని మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఇటీవల చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆయిలి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జనగాం నర్సింగరావు, ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షుడు మంథని రాకేష్, ఎస్సీ సెల్ మంథని డివిజన్ ఉపాధ్యక్షుడు మంథని సమ్మయ్య, మాజీ సర్పంచులు చంద్రు రాయమల్లు, మంథని కర్ణ కృష్ణ, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటుకారి కిషన్ తదితరులు మాట్లాడారు. గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్ నాయకులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ నాయకత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాసేవకు అంకితమైన కుటుంబంపై ఆధారాలు లేని విమర్శలు చేయడం సరికాదన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్‌బాబు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి కుటుంబంపై విమర్శలు చేస్తున్న నాయకులు గతంలో ఆ కుటుంబంతో సన్నిహితంగా పనిచేసి, లబ్ధి పొందిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. అలాగే మంథని నియోజకవర్గంలో గత పాలనలో చోటుచేసుకున్న అవినీతి, ఇసుక మరియు మట్టి అక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఫలించవని, అభివృద్ధి మరియు ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు లక్కాకుల సత్యనారాయణ, నాగుల రాజయ్య, తోట పోశయ్య, పంతంగి లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు ఉదరి శంకర్, మాజీ సర్పంచులు ఎరుకల మధు, దోరగొర్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, మైనార్టీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండీ సల్మాన్, కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, బీసీ సెల్ మంథని టౌన్ ప్రధాన కార్యదర్శి కందుకూరి రామ్మూర్తి, నాయకులు కన్నవేణి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.